



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 7 జూన్ 2025 - పేజీలు 8

# ప్రజా తీర్పునకు ఏడాది..!

## ఏపీ ప్రజలు డిక్లేర్ చేసిన రోజు!



- కూటమికి 164, స్థానాలు వైసిపికి 11 సీట్లు
- టీడీపీ వైసీపీ గ్రాఫ్ ఎంత ?
- ఏడాదిలో ఆంధ్రుల సెంటిమెంట్ ఎటువైపు.
- లెక్కలు కడుతున్న రాజకీయ విశ్లేషకులు

ప్రజా తీర్పునకు ఏడాది కాలం గడచింది 2024 ఎన్నికల్లో ఉమ్మడి గుంటూరు జిల్లాలో మెజార్టీ ఓటర్లు తమ పవిత్రమైన ఓటు హక్కుతో విలక్షణమైన తీర్పును అందించారు. గెలుపొందిన తెదేపా అభ్యర్ధులకు భారీ మెజార్టీలు దక్కడం కూడా విశేషం. ఏకంగా చరిత్రలో కన్నీ వినీ ఎరుగని తీరులో టీడీపీ కూటమికి రాష్ట్రవ్యాప్తంగా164 సీట్లు అందించారు. అప్పటిదాకా 151 సీట్లతో అధికారాన్ని చలాయించిన వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చి ప్రతిపక్ష హెూదా కూడా

మిగతా 3వ పేజీలో

రాష్ట్రంలో ప్రజా తీర్పు వచ్చి ఏడాది అవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మునిపెన్నడూ లేనివిధంగా ప్రజలు తెదేపా, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఏర్పడిన కూటమికి పట్టం కట్టారు. జగన్ నేతృత్వంలోని వైయస్సార్సీపీకి ప్రజల గుణపాఠం చెప్పారు. ఈ వ్యవహారంలో జిల్లాలో ఓటర్లు తమదైన శైలిలో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. చివరికి వైకాపాకు ప్రతిపక్ష హెూదా కూడా దక్కలేదు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న 17 స్థానాల్లో 16 స్థానాలు తెదేపా, ఒక స్థానాన్ని జనసేన గెలుచుకున్నాయి. వైకాపాకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క సీటు కూడా దక్కలేదు. పోటీ చేసిన వైకాపా అభ్యర్థులు తుక్కుతుక్కుగా ఓటమి పాలు కావాల్సి వచ్చింది. ఓటర్లు అప్పట్లో విలక్షణమైన తీర్పు చెప్పారు. ఈ ఏడాది కాలంలో కూటమి, వైకాపా పార్టీల స్థితిగతులను రాజకీయ పరిశీలన అంచనావిస్తున్నారు. వైకాపా నేతలు మాత్రం ప్రజా సమస్యలు, సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడంలో కూటమి సర్కార్ విఫలమైందని ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. కూటమి నేతలు మాత్రం వైకాపా పాలలో ఆ పార్టీ నేతలు జిల్లాలో అభివృద్ధి కంటకులుగా మారారని విమర్శిస్తోంది. జిల్లాలో టిడిపి, జనసేన, వైకాపా గ్రాఫ్ లెవెల్స్ ఎలా ఉన్నాయి అనే దానిపై తర్జనభర్జన సాగుతోంది. రాజకీయ చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో కూటమి చేతిలో 2024 ఎన్నికల్లో వైకాపా ఘోర పరాభవం చవిచూసింది..

- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో




# ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు


### మార్కెట్ వద్ద గల పల్నాడు బస్టాండ్‌లో దుస్థితి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరానికి వచ్చిన ప్రజానీకం చాలామంది వివిధ పనులమీద మార్కెట్ పరిసరాల వద్దకు వస్తారు. ఇక్కడే ఉన్న పలనాడు బస్ స్టాండ్ నకు చిలకలూరిపేట, నరసరావుపేట, శ్రీసైలం, కర్నూలు, కడప, కనిగిరి ఓంగోలు, మాచేర్ల, చిన్నలింగాయపాలెం, కొండపాటూరు, పరుచూరు ఇలా ఎన్నో గ్రామాలకు,.,దూర ప్రాంతాలకు చెందిన బస్సు లన్ని ఈ బస్టాండ్ మీదుగా నే వేళ తాయి.అయితే ఇక్కడ ప్రయాణికులు కూర్చునేందుకు బల్లలు వేసినారు కానీ అవి అన్ని ఓపెన్ ప్లేస్ లో వేయటం వలన ప్రయాణికులు ఎండ కు, వానలకు అవస్థలు పడుచున్నారు. ఒకటి, రెండు బల్లలకు మాత్రమే కొద్దిపాటి రేకులు కప్పుగావేసినారు. వాటిపై కేవలం ఇరవై మంది మాత్రమే కూర్చునేయందుకు వీలున్న వీరికి కూడా ఎండా, వాన బాధలు తప్పటం లేదు. ఆర్టీసీ అధికారులు కూడా బల్లలు వేయించ్చి చేతులు దులుపు కున్నారు. ఎండా, వానల, వలన ప్రయాణికులు పడుతున్న ఇబ్బందుల గురించి పట్టించు కోవటం లేదు. ఎండా, వానల సమయం లో ఓపెనగా ఉండటం వలన నిరు పయోగం గా మారినాయి. ప్రయాణికులు దగ్గరలో ఉన్న కిరాణా తదితర షాపుల వద్ద రక్షణ కొరకు నిలబడాల్చి వస్తుందని ప్రయాణికులు వాఘోతున్నారు. ఈ బస్టాండ్ ప్రాంతంలో బస్సు తీర్మీనోల్ నిర్మిచి ప్రయానికులకు ఆధునిక కుర్చీలు, ఫ్యాన్లు, టీవి, మంచి నీటి వాటర్ సౌకర్యాలు కల్పించాలని అవసరమైతె దాతల సహకారం తీసుకొని ప్రయానికులకు సౌకర్యాలు కలిపించాలని కోరుతున్నారు. అంతేకాని ఏళ్ల తరబడి ప్రయానికులను ఇబ్బంధులకు గురించేయగూడదని ప్రయాణికులు వాఘోతున్నారు. ఇక్కడ బస్సు టెర్మెనల్

మిగతా 3వ పేజీలో

# త్యాగనిరతికి అపూర్వ నిదర్శనం బక్రీద్

### నేడు బక్రీద్ పండుగ - భక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోనున్న ముస్లిం సోదరులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, ఆనంద ఉత్సాహాలతో జరుపుకునే రెండో పండుగ ఈదుజ్జుహా లేదా బక్రీద్. ఈ పండుగను ఆనందోత్సాహాలతో నేడు ముస్లిం సోదరులు జరుపుకోనున్నారు. సాధారణంగా బక్రీద్ రోజున ఖుర్బానీ ఇస్తారు. అంటే చాలామంది జంతుబలి అనుకుంటారు. నిజానికి ఖుర్బానీ అంటే త్యాగం. ఈ పండుగ రోజున సాటిలేని త్యాగం చేసిన మహనీయుడు ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలామ్‌ను స్మరించుకుంటారు. ఆయన తాను పుట్టిపెరిగిన ప్రదేశాన్ని, భార్యాపిల్లల్ని త్యజించారు. ప్రాణప్రదంగా పెంచిన కన్నకొడుకును వదిలేయడానికి వెనుకాడ లేదు. జీవన పర్యంతం ఎన్నో పరీక్షలు ఎదుర్కొన్నారు. ఐదువేల సంవత్సరాల నాటి సంఘటనలివి. ప్రస్తుత ఇరాక్ దేశ ప్రాంతాన్ని అప్పట్లో నమ్రూద్ రాజు పాలించేవాడు. తానే దేవుడినని గర్వించేవాడు. నమ్రూద్ బారి నుంచి ప్రజలను కాపాడేందుకు ఇబ్రాహీం అలై గళం విప్పారు. సర్వాన్నీ సృష్టించిన దైవాన్ని మాత్రమే ఆరాధించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఆగ్రహించిన రాజు మండే అగ్నిగుండంలో ఇబ్రాహీం (అ)ని పడేయించాడు. అగ్నిగుండం పూల పాన్పుగా మారింది. మండిపడిన రాజు దేశ బహిష్కారం విధించాడు. ఇబ్రాహీం దైవ సందేశాన్ని ప్రచారం చేస్తూ గడిపారు. వయసు పైబడుతున్న కొద్దీ తన తదనంతరం దైవ సందేశ కార్య భారాన్ని నిర్వర్తించడానికి సంతానం ఉంటే బాగుండునన్న కోరిక కలిగింది. దైవం పండంటి బిడ్డను ప్రసాదించాడు. లేకలేక కలిగిన బిడ్డను చూసుకుని ఆ దంపతులు మురిసిపోయారు. అల్లారు ముద్దుగా పెంచుకోసాగారు. ఆ సంతోషం ఎంతోకాలం నిలవలేదు. దేవుడాయనకు మరో పరీక్ష పెట్టాడు. భార్యను ఎడారి ప్రాంతంలో వదిలేసిరమ్మన్నాడు. ఈ ఆదేశాన్ని ఇబ్రాహీం భార్య హాజిరాతో చర్చించగా, ఆమె అంగీకరించింది. కొంతకాలానికి మరో పరీక్ష ఎదురైంది. ఈసారి కన్నకొడుకును త్యాగం చెయ్యమన్నది దైవాదేశం. కొడుకు ఇస్మాయీల్ అంగీకరించడంతో, కళ్లకు గంతలు కట్టుకుని కుమారుడి కుత్తుకపై కత్తిపెట్టారు. మరుక్షణం కొడుకు స్థానంలో పొట్టేలు ప్రత్యక్షమైంది. ఇస్మాయీల్‌ను అల్లాహ్ రక్షించాడు. అల్లాహ్ పెట్టిన పరీక్షలో నెగ్గారు ఇబ్రాహీం. నాటి తండ్రీకొడుకుల త్యాగాన్ని స్మరిస్తూ ఏటా పశువును ఖుర్బానీ ఇస్తుంటారు. అవసరమైతే ధనప్రాణత్యాగాలకు సిద్ధం కావాలన్న సంకల్పానికి ప్రతీక ఇది.


## గోగులపాడులో ఇంటి స్థలాలు ఇవ్వాలి

**ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నరసరావుపేట ఆర్డిఓ మధులత ను వారి కార్యాలయంలో శుక్రవారం కలిశారు రొంపిచర్ల మండలం గోగులపాడులో ఇంటి స్థలాల కొరకు కేటాయించిన భూమి త్వరగా పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అదేవిధంగా తాము ప్రతి శుక్రవారం చేపట్టిన ప్రజా వేదిక కార్యక్రమంలో పేద ప్రజలు ఇంటి స్థలాల కోసం వినతులు అందిస్తున్నారని నియోజకవర్గంలో ఇంటి స్థలాలు అందించే విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో గోగులపాడు పార్టీ అధ్యక్షులు ముండ్రు శివ కోటి మండలం నాయకులు పాల్గొన్నారు.

## నేడు, రేపు అన్న క్యాంటీన్లు మూసివేత



**గుంటూరు , మేజర్ న్యూస్ :** ఈ నెల 7,8 తేదీల్లో బక్రీద్ పండుగ, ఆదివారం వరుసగా వచ్చినందున, సెంట్రల్ వంటశాలను శుభ్ర పరచడం, సర్వీసింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2 రోజులు అన్నా క్యాంటీన్లను మూసివేస్తున్నారని, తిరిగి సోమవారం క్యాంటీన్లు యథావిధిగా అందుబాటులో ఉంటాయని అక్షయ పాత్ర ప్రతినిధులు తెలిపారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్షయ పాత్ర సెంట్రల్ వంటశాలను శుభ్ర పరచడం, సర్వీసింగ్ చేస్తున్నందున గుంటూరు నగరంలో 7 అన్న క్యాంటీల్లో శని, ఆదివారాలలో ఆహారం అందుబాటులో ఉండదన్నారు. కనుక నగర ప్రజలు గమనించాలని, సోమవారం నుండి యథావిధిగా పని చేస్తాయని తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

**రంజాన్ తరువాత ముస్లింల పండుగ బక్రీద్**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

భారతదేశం సర్వమత సమ్మేళనం. ప్రతి మతానికి ఆచారాలు, పద్ధతులు, వ్యవహార శైలులు ఉంటాయి. ప్రజలు ఆయా సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు పాటిస్తుంటారు. ముస్లింలు నిర్వహించుకునే పండుగల్లో ముఖ్యమైనవి రెండు. ఒకటి ఈదుల్ ఫితర్(రంజాన్), రెండోది ఈద్-ఉల్ అదా(బక్రీద్). రంజాన్ పండుగ అనంతరం రెండు నెలలకు బక్రీద్ వస్తుంది. ఈ పండుగ మనిషికి త్యాగనిరతిని తెలియజేస్తుంది. అందుకే ఈ పండుగను త్యాగాల పండుగ అంటారు. ఖుర్బానీ అంటే దేవుని పేరుతో పేద వారికి జంతువు మాంసం దానం ఇవ్వడం.

**పండుగ విశిష్టత..**

అల్లాహ్ ముఖ్య ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఇస్లాం విశ్వాసాలను ప్రపంచమంతా ప్రచారం చేస్తూ కాలినడకన తిరుగుతూ ఉండేవాడు. ఇబ్రహీంకు పెళ్లి అయిన చాలా ఏండ్ల వరకు సంతానం కలగలేదు. సంతానాన్ని ఇవ్వాలని ఒకరోజు అల్లాను కోరుతాడు. అల్లా కరుణతో ఓ కుమారుడు జన్మిస్తాడు. అతనికి ఇస్మాయిల్ అని నామకరణం చేస్తాడు. చాలా ఏండ్ల తర్వాత జన్మించడంతో అల్లారుముద్దుగా పెంచుకుంటాడు. తమపై ఉన్న విశ్వాసాన్ని పరీక్షించదల్చుకున్న అల్లా(దైవం).. వరుసగా మూడు రోజులు ఇబ్రహీం కలలోకి వస్తాడు. తన ముద్దుల కుమారుడు ఇస్మాయిల్‌ను బలివ్వాలని సందేశాన్ని కలలో వినిపిస్తాడు అల్లా. ఇబ్రహీం సంకల్పాన్ని అతని భార్య, కుమారునికి తెలియజేయడంతో అల్లా కోసం తన తండ్రి తీసుకున్న నిర్ణయానికి దైవ భక్తుడైన ఇస్మాయిల్ సంతోషంగా ప్రాణత్యాగానికి సిద్ధమవుతాడు. దీంతో అల్లా దైవవాణి ద్వారా ఇబ్రహీం ఇది నిన్ను పరీక్షించడానికి మాత్రమే.. నా పరీక్షలో నీవు గెలిచావు. కుమారుడి బదులు ఓ జీవాన్ని (గొర్రె)బలివ్వాలని కోరతాడు. ఆ రోజు నుంచే ఆనవాయితీగా బక్రీద్ పండుగ రోజు ఖుర్బానీగా జంతువును బలి ఇస్తున్నారు. నెమరు వేసే జంతువులను మాత్రమే బలి ఇచ్చి మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధువులకు పంచుతారు. ఇంకో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. ముస్లింల త్యాగానికి ప్రతీకగా ఈ బక్రీద్ జరుపుకొంటారు. పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం రూ. 50 లక్షల చెక్కును సోమిశెట్టి కుటుంబానికి అందజేత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** పెహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో హతమైన కావలి వాసి, సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సోమిశెట్టి మధుసూదన్ రావు కుటుంబానికి జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ.50 లక్షలు ఆర్థిక సాయాన్ని శుక్రవారం కావలిలో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. కావలిలో మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించి పవన్ కళ్యాణ్ పంపించిన చెక్కులను అందించారు. టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మధుసూదన్ కుమార్తె, కుమారుడు పేరిట రూ.22.5 లక్షలు చొప్పున రూ.45 లక్షలు, తల్లితండ్రులకు రూ.5 లక్షలు... మొత్తంగా రూ.50 లక్షలు సాయం చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ భార్య, తల్లితండ్రులు తమకు ఆర్థిక సాయం అందించిన పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియచేశారు. ఎంతో నిండు మనసుతో తమకు అండగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా తమ బిడ్డలను చదివిస్తామని మధుసూదన్ సతీమణి తెలిపారు. అనంతరం కందుల దుర్గేష్ మాట్లాడుతూ "విహార యాత్రకు కుటుంబంతో కశ్మీర్ వెళ్ళిన సోమిశెట్టి మధుసూదన్ రావు ని ఉగ్రవాదులు హతమార్చారు. ఎంతో కష్టపడి సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా ఎదిగిన మధుసూదన్ మరణంతో ఆ కుటుంబం ఎంతో తల్లడిల్లిపోయింది. ఆ పరిస్థితిని కళ్ళారా చూసిన మా అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చలించిపోయారు. ఆ కుటుంబానికి అండగా నిలిచేందుకు రూ.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఆ మేరకు చెక్కులను పంపించారు. పవన్ కళ్యాణ్ నిన్న మాతో మాట్లాడిన సందర్భంలో మధుసూదన్ కుటుంబానికి ధైర్యం చెప్పాలని సూచించారు. దేశం పట్ల భక్తి, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకుడు పవన్ . ఆయన ఆశయాలను విశ్వసించిన జనసేన పార్టీ శ్రేణులు, నాయకులు ఎప్పుడూ బాధ్యతతో ఉంటాయి. ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా అండగా ఉంటుంది. నుదిటి తిలకం చెరిపిన ఉగ్రవాదుల మూలాలను చేరిపేసేలా ప్రధాన మంత్రినరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా చేపట్టిన యుద్ధం ద్వారా దీటైన జవాబు ఇచ్చారు" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు అలహరి సుధాకర్, చిత్తూరి సుందరరామిరెడ్డి, కోలా విజయలక్ష్మి, నూనె మల్లికార్జున యాదవ్, గునుకుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ 2024 విద్యార్థులకు సూచనలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** 2025: 2024 డిసెంబర్ 8న జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా కేంద్ర మానవ వనరుల శాఖ, న్యూ ఢిల్లీ నిర్వహించే నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (www.scholarships.gov.in)లో నమోదు చేసుకొని తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రభుత్వ పరీక్షల కార్యాలయ సంచాలకులు డా. కె.వి. శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ (ఎన్ ఎస్ పి)లో దరఖాస్తు చేయడానికి వన్-టైమ్ రిజిస్ట్రేషన్ (ఓ టి ఆర్) తప్పనిసరి. ఓ టి ఆర్ మాడ్యూల్ ఏడాది పొడవునా అందుబాటులో ఉంటుంది మరియు ఆధార్/ఆధార్ ఎన్రోల్మెంట్ ఐడి ఆధారంగా 14-అంకెల ప్రత్యేక ఓటిఆర్ఐడి ఐడి జారీ చేయబ డుతుంది. ఈ ఓ టి ఆర్ ఐ డి విద్యార్థి విద్యా జీవిత మంతా చెల్లుబాటవుతుంది.విద్యార్థులు తమ వివరాలను మెరిట్ జాబితా మరియు ఆధార్ కార్డులో ఒకే విధంగా ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఒక్క అక్షరం తేడా ఉన్నా, సంబంధిత జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలి. అలాగే, స్కాలర్షిప్ మొత్తం %ఐదీ% ద్వారా జమ కావడానికి విద్యార్థులు తమ బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో సీడ్ చేయించుకోవాలి. గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేయని విద్యార్థులకు స్కాలర్షిప్ మంజూరు కాదని, దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు సంబంధిత పాఠశాలదే బాధ్యత వహించాలని డా. శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. పూర్తి వివరాల కోసం www.scholarships.gov.in లేదా www.bse.ap.gov.in% వెబ్‌సైట్‌లను సందర్శించండి

## రెల్లి కులస్తుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గం 11వ వార్డులో(ఆనంద్ పేట 2 వ లైన్) గత కొన్ని సంవత్సరాల నుంచి నివాసముంటున్న రెల్లి కులస్తులు వారి ఇబ్బందులను పార్టీ నాయకులు గుండ్రెడ్డి అనిల్, బుజ్జి బాబు,కిషోర్ ద్వారా జనసేన పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంకు వచ్చి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు కి తెలిపారు . వెంటనే అక్కడకు వెళ్లి ప్రత్యక్షంగా వారి సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడ ఉన్న స్థానికులను కలిసి వారి బాధలను సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రతి ఇంటికి తిరిగి వారి యొక్క సమస్యలను తెలుసుకుని అందరిని తీసుకొని నడుచుకుంటూ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నజీర్ పార్టీ కార్యాలయానికి వెళ్లి రెల్లి కులస్తుల యొక్క సమస్యలను వారి దృష్టికి తీసుకుని వచ్చి త్వరితగతిన వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని తూర్పు ఎమ్మెల్యే నజీర్ కి వారి సమస్యలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ,,గాదె ఇద్దరు కలిసి రెల్లి కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసుల అందరితో చర్చించి వారి సమస్యలకు ఒక పరిష్కారం త్వరలోనే చూపిస్తామని హామీ. ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## ఏపీ మెగా డీఎస్సీ.. ప్రశాంతంగా ముగిసిన తొలి రోజు పరీక్ష



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏపీ మెగా డీఎస్సీ తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ రోజు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించగా.. ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జూన్ 6నుంచి 30వరకు జరగనున్న డీఎస్సీ పరీక్షల్లో భాగంగా తొలిరోజు రాష్ట్ర వ్యాప్తంగా 91 కేంద్రాల్లో ఉదయం సెషన్‌కు 16,102 మందికి గాను 14,281మంది (88.69శాతం) హాజరైనట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం సెషన్‌కు 51 కేంద్రాల్లో 8,790మందికి గాను 7611మంది (86.7శాతం) హాజరయ్యారని తెలిపారు. జిల్లాల వారీగా హాజరు శాతం పరిశీలిస్తే ఉదయం సెషన్‌కు కడప జిల్లాలో అత్యధికంగా 91.1శాతం నమోదు కాగా.. మధ్యాహ్నం సెషన్‌కు నెల్లూరు జిల్లాలో అత్యధికంగా 92శాతం హాజరు నమోదైందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర పరిశీలకులు నేరుగా పర్యవేక్షించారన్నారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, సమర్థత కోసం అన్ని జిల్లా కేంద్రాల్లో, రాష్ట్రస్థాయి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెగా డీఎస్సీలో 16,347 ఉపాధ్యాయ పోస్టులకు 3,36,305 మంది అభ్యర్థులు 5,77,675 దరఖాస్తులు సమర్పించిన విషయం తెలిసిందే.

# తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడండి

**గుంటూరు నగరపర సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ త్రాగునీటి సరఫరాలో ఇంజినీరింగ్ సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అనధికారికంగా త్రాగునీటిని ట్యాంకర్ల ద్వారా తరలించడం గమనించి, గతంలో హెచ్చరించినా పర్యవేక్షణ విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్న ఏఈ రవి కిరణ్ ని సరెండర్ చేయాలని, రిజర్వాయర్ సిబ్బంది శేషయ్య, నాగరాజులను విధుల నుండి తొలగించాలని ఎస్ఈని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ త్రాగునీటి సరఫరా అనధికార తరలింపుపై తమకు అందిన ఫిర్యాదు మేరకు ఆకస్మికంగా బిఆర్ స్టేడియం రిజర్వాయర్ ను తనిఖీ చేశారు. ట్యాంకర్ల వివరాలు నమోదు రిజిస్టర్ ని పరిశీలించి, రిజిస్టర్ లో వివరాలకు, నీటిని తరలిస్తున్న ట్యాంకర్ల వివరాలకు వ్యత్యాసం ఉండడంపై సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు రిజర్వాయర్ లో అనధికార నీటి తరలింపుపై గతంలో కూడా అందిన ఫిర్యాదుల మేరకు విధుల్లో సక్రమంగా ఉండాలని హెచ్చరించినా పని తీరు మార్చుకోని ఏఈని తన మాతృ శాఖకు సరెండర్ చేయాలని, సిబ్బందిని అప్కాస్ నుండి పూర్తిగా



తొలగించాలని ఎస్ఈ ని ఆదేశించారు. నగరంలో రోజువారీ పర్యటనల్లో రిజర్వాయర్ తనిఖీలు చేస్తామని, త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవి తక్కెళ్లపాడు టిడ్కో గృహసముదాయాన్ని పరిశీలించి, త్రాగునీటి సరఫరాపై గత పర్యటనలో ఇచ్చిన ఆదేశాను పాటించని ఇంజినీరింగ్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసి, తక్షణం సదరు ప్రాంతానికి నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గడ్డిపాడు ఇన్నర్ రింగ్ రోడ్ లో ఆర్ఓబి మంజూరు అయినందున, పనులు ప్రారంభమైతే ప్రత్యామ్నాయంగా వెనిగండ్ల, ఆటో నగర్ రోడ్లను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్వీఎన్ కాలనీలో పలు ప్రాంతాల్లో చేపట్టిన రోడ్లు, డ్రైన్లను పరిశీలించి, ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు వేములపల్లి శ్రీరాం ప్రసాద్, షేక్ మీరావలి, డిఈఈలు నాగభూషణం, రమేష్ బాబు, ఎస్ఎస్ లు సోమశేఖర్, ఎన్వీఎస్ ప్రసాద్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు అందించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**


గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా రూ.20కే నాణ్యమైన గుడ్డ సంచులను అందించేలా ప్రత్యేకంగా వెండింగ్ మెషిన్లను అందుబాటులోకి తెచ్చామని, అలాగే ప్రజలు తమ ఇళ్లల్లో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను 1కేజీ ఇస్తే గాంధీ పార్క్ లో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని సదరు అవకాశాలను నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని పర్యావరణ హిత, క్లీన్ గుంటూరు సాధనలో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసు లు కోరారు. శుక్రవారం కమిషనర్ గారు గాంధీ పార్క్ దగ్గర ఏర్పాటు చేసిన గుడ్డ సంచుల వెండింగ్ మెషిన్, ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ పాయింట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ప్రజారోగ్యానికి భంగం కల్గించేలా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ప్రజలకు ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను అందించే మెషిన్లను ప్రస్తుతం గాంధీ పార్క్ దగ్గర, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర ఏర్పాటు చేశామని, త్వరలో మరిన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెస్తామన్నారు. సదరు మెషిన్లలో రెండు రూ.10 నోట్లు లేదా కాయిన్స్ లేదా నాలుగు రూ.5 కాయిన్స్ వేస్తే సంచులు వస్తాయని



తెలిపారు. అలాగే సంచులపై వ్యాపార సంస్థలు ప్రకటనలు ఇస్తే, రూ.10కే సంచులు అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఇళ్లల్లో నిల్వ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేలా ప్రోత్సహించడానికి 1 కేజీ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇస్తే నగరపాలక సంస్థ గాంధీ పార్క్ లోకి ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణకు గాంధీ పార్క్ దగ్గర ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. నగర ప్రజలు సదరు సౌకర్యాలను అందిపుచ్చుకొని, గుంటూరు నగరాన్ని ప్లాస్టిక్ ఫ్రీ, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దుకోవడానికి ముందుకు రావాలని కోరారు.

# ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం ప్రయాణికుల పాట్లు






**(మొదటి పేజీ తరువాయి)**

నిర్మించి, ప్రయానికులకు సౌకర్యాలు కలిపించాలని, విజయవాడ, మంగళగిరి వైపు బస్సులను ఇక్కడ దాకా నడిపి బుకింగ్ కూడా ప్రారంభిస్తే మెయిన్ బస్టాండ్‌లో రద్దీ తగ్గి ఇటు ప్రయానికులకు, విజయవాడ వెళ్ళువారికి మేలు కలుగుతుదని కాబట్టి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి పలనాడు బస్టాండ్ ప్రాంతంలో బస్ తీర్మినల్ నిర్మించి ప్రయాణికులకు సౌకరయ్యాలు కలిపించ్చాలని కోరుతున్నారు.

## ప్రజా తీర్పునకు ఏడాది..!




**(మొదటి పేజీ తరువాయి)**

లేకుండా చేశారు. మరి ఇంతటి భారీ విజయం కూటమికి దక్కడానికి కారణం ఏమిటి అలాగే వైసీపీ వైఫల్యాలు వెనక ఉన్నది ఏమిటి అన్న చర్చ గత ఏడాదిగా సాగుతూనే ఉంది. ఏపీలో 2019 ఎన్నికల్లో పేదలు దిగువ మధ్య తరగతి వర్గాలతో పాటు ప్రాంతాలకు కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు వైసీపీకి అధికారం అందించారు. అయితే వైసీపీ తన పాలనలో కేవలం సంక్షేమానికి కట్టుబడిపోవడంతో పాటు అభివృద్ధిని పక్కన పెట్టడంతో జనాలకు చిర్రెత్తుకుని వచ్చింది. ఆంధ్రుల సెంటిమెంట్ అయిన రాజధాని కలను నెరవేర్చకపోవడంతో పాటు మూడు రాజధానులు అని కొత్త నినాదం ఎత్తుకోవడం సైతం కారణం అయింది. ఇక ఉగ్యోగులు జై కొట్టినా సీపీఎస్ రద్దు కాకపోవడంతో వారంతా వైసీపీ మీద నిరసన వ్యక్తం చేశారు సచివాలయాలలో లక్షా పాతిక వేల ఉద్యోగాలు తీసినా యువత కోసం ప్రత్యేకంగా జాబ్ క్యాలెండర్ పెట్టి ఉద్యోగాలు ఇవ్వలేదన్న అసంతృప్తి వారికి ఏర్పడింది. వైసీపీ నేతలలో కొందరి భాష బాగా లేకపోవడంతో పట్టణ ప్రజలు వ్యతిరేకం అయ్యారు. అభివృద్ధి సైతం లేకపోవడం కూడా వారిని దూరం చేసింది. ఈ క్రమంలో టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్, పవన్ కళ్యాణ్ ని విశాఖలో నిర్బంధించడం వంటివి మైనస్ అయ్యాయి. మొత్తానికి వైసీపీ ఘోర ఓటమికి ఎన్నో కారణాలుగా నిలిచాయి. మరి ఏడాది కాలం గిర్రున తిరిగింది. వైసీపీ తాను పోగొట్టుకున్న వర్గాలను ఎంత వరకూ దగ్గర చేసుకుంది అన్నదే ఇక్కడ ప్రధాన పాయింట్. అయితే వైసీపీకి దిగువ మధ్యతరగతి పేద వర్గాలలో మళ్ళీ అనుకూలత కనిపిస్తోంది. దానికి కారణం వారు 2024 ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా మారి కూటమికి ఓటు వేయలేదు. ఎక్కువ సొమ్ములు పథకాల రూపంలో ఇస్తామన్న మాటకే కూటమికి వేశారు. దాంతో ఏడాదిగా పథకాలు పెద్దగా అమలు కాకపోవడంతో వారు తిరిగి వైసీపీ వైపు చూస్తున్నారు. ఇక ఎగువ మధ్య తరగతి ఉన్నత వర్గాలు ఈ రోజుకీ వైసీపీ వైపు చూడటం లేదు. దానికి కారణం కూటమి పాలనలో అభివృద్ధికి శ్రీకారం చుట్టడం, అమరావతి రాజధాని నిర్మాణానికి బాటలు వేయడం, అలాగే పోలవరానికి నిధులు కేంద్రం నుంచి రాబట్టడం, ఏపీకి పెట్టుబడులు తెచ్చే పనిలో కూటమి చిత్తశుద్ధిని చాటుకోవడం. ఇత్యాది అంశాల మూలంగా కూటమినే వారు సమర్థిస్తున్నారు. అంతే కాదు ఉచిత పథకాల పట్ల వారు మొదటి నుంచి వ్యతిరేకంగా ఉన్నారు. అయితే దిగువ మధ్యతరగతి పేద వర్గాలలో మాత్రం కూటమి తీరు పట్ల అసంతృప్తి అయితే మొదలైంది. అది ఏ మేరకు పెరుగుతుంది అన్నది చూడాల్సి ఉంది. ఇక చూస్తే కనుక పట్టణ ఓటర్లు అంతా కూటమికి జై కొడుతున్నారనే చెప్పాలి. అక్కడ వైసీపీ తన గ్రాఫ్ ని పెంచుకోలేకపోయింది. గ్రామీణ ప్రాంతాలలో చూస్తే మార్పు కొంత మేర కనిపిస్తోంది. వైసీపీకి ఇక్కడే అనుకూలత ఉంది. అయితే అదే సమయంలో పల్లె పండుగ పేరుగో జరిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాల వల్ల కూటమికి కూడా గతం కంటే ఇపుడు మద్దతు పెరిగింది. గతంలో సాలీడ్ గా వైసీపీకి మద్దతుగా నిలిచిన వారు ఇపుడు కూటమికి కూడా కొంత మొగ్గు చూపిస్తున్నారు. ఇక మహిళల విషయానికి వస్తే రూరల్ మహిళలలో పెద్దలు వృద్ధులు వైసీపీకి కొంత అనుకూలంగా ఉంటే మధ్య వయసు వారు యువత మాత్రం కూటమి వైపు ఉన్నారు. ఎందుకంటే వారిలో కూటమి ఇచ్చిన హామీల ఆశలు ఇంకా అలాగే ఉన్నాయని అంటున్నారు. ఇక సామాజిక వర్గాల పరంగా చూసుకుంటే వైసీపీ 2024 ఎన్నికల్లో తాను కోల్పోయిన వర్గాలను దరి చేర్చుకునే ప్రయత్నం ఇంకా గట్టిగా మొదలెట్టలేదు. దాంతో కాపులు కూటమి వైపే ఉన్నారు కానీ ముందు ముందు ఏ మార్పు వస్తుందో చూడాలి. కమ్మలు ఎటూ టీడీపీకి సాలిడ్ గా సపోర్ట్ చేస్తారు. రెడ్లు 2024 ఎన్నికల తరువాత వైసీపీ మీద కోపం తగ్గించుకున్నారు. తమకంటూ ఒక పార్టీ ఒక నాయకుడు ఉండాలన్న ఆలోచన వల్లనే అలా రీపోలరైజ్ అవుతున్నారని అంటున్నారు. బ్రాహ్మణ వైశ్య క్షత్రియ సామాజిక వర్గాలలో అత్యధిక మద్దతు కూటమికే ఈ రోజుకీ ఉంది అని అంటున్నారు. ఇక ఏడాది కాలంగా చూస్తే వైసీపీ అధినేత జగన్ జనంలోకి రాలేదు. చంద్రబాబు అయితే ఎన్నో సార్లు జనం మధ్యకు వచ్చారు. దాంతో అయిదేళ్ల జగన్ ముఖ్యమంత్రిత్వం ప్రస్తుతం చంద్రబాబు సీఎం పాలనను బేరీజు వేసుకుంటున్న వారు బాబు అనుభవానికి ఆయన పెద్దరికానికి ఆయన కలుపుగోలు తనానికి మార్కులు వేస్తున్నారు. ఇక వైసీపీకి ఈ ఏడాదిలో గ్రాఫ్ అయితే పెద్దగా పెరగలేదు అనే అంటున్నారు. కూటమికి బలం ఏమిటి అంటే జనసేన మద్దతు కేంద్రంలోని నరేంద్ర మోడీ సహకారంగా ఉన్నాయి. దాంతో ఏపీలో కులాల సమీకరణ తటస్థ ఉన్నత వర్గాల ఓట్లు కూటమికే ఈ రోజుకీ అనుకూలంగా ఉన్నాయి. పేద దిగువ మధ్యతరగతి వర్గాలకు పథకాలను కనుక అమలు చేయగలిగితే కూటమికి రాజకీయంగా పెద్దగా సవాళ్ళు ఉండవనే చర్చ సాగుతోంది.

## ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ కోసం

# ఎన్ విడియా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం

**- 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ, 500 ఏఐ స్టార్టప్ లకు లబ్ధి**

**- మంత్రి నారా లోకేష్ సమక్షంలో అవగాహన ఒప్పందం**

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

దేశంలోనే ఏఐ ఆధారిత పరిశోధన, నవీన ఆవిష్కరణలు, నైపుణ్య అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగ్రామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఏఐలో యువతకు నైపుణ్య శిక్షణ సహా ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు సహకరించేలా ప్రపంచ ప్రఖ్యాత ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) కంప్యూటింగ్ సంస్థ "ఎన్ విడియా"తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఉన్నత విద్య అధికారులు, ఎన్ విడియా ప్రతినిధులు శుక్రవారం ఉండవల్లి లోని మంత్రి లోకేష్ నివాసంలో అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ద్వారా 10వేల మంది విద్యార్థులకు ఏఐలో నైపుణ్య శిక్షణ అందించనున్నారు. దీంతో పాటు 500 ఏఐ ఆధారిత స్టార్టప్ ల అభివృద్ధికి మద్దతు ఇవ్వనున్నారు. గతేడాది అక్టోబర్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఎన్ విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ తో ముంబైలో సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటుచేయ బోయే ఏఐ యూనివర్సిటీకి సహకరించాల్సిందిగా కోరారు. ఇందుకు హువాంగ్ సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో ఎన్ విడియాతో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

**ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రముఖ ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాలతో రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలను అందించనున్నారు.



రాబోయే సంవత్సరాల్లో 10 వేల మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, 500 ఏఐ ఆధారిత స్టార్టప్‌ల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏఐ యూనివర్శిటీకి అత్యాధునిక కంప్యూటింగ్ వనరులు, సాఫ్ట్‌వేర్ ప్లాట్‌ఫామ్ లు, హార్డ్‌వేర్ సామర్థ్యాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యారంగం మధ్య బలమైన భాగస్వామ్యానికి ఈ ఒప్పందం వేదికగా మారనుంది. విద్యార్థులకు ప్రాజెక్టులు, పరిశోధన, మార్కెట్ అవకాశాలు, మెంటార్‌షిప్ వంటి అనేక అవకాశాలను కల్పించనున్నారు. ముఖ్యంగా ఏఐ, స్టార్టప్‌ల అభివృద్ధికి ఇది బలమైన వేదికగా నిలవనుంది. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అడ్వాన్స్డ్ ఏఐ రీసెర్చ్ హబ్‌గా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ ఒప్పందం కీలకమైన ముందడుగు కానుంది. ఈ కార్యక్రమంలో ఎన్ విడియా సౌత్ ఏసియా ఎండీ విశాల్ దూపర్, స్ట్రాటజిక్ బిజినెస్ డైరెక్టర్ గణేష్ మహబాల, ఏవీపీ ప్రైమస్ పార్ట్ నర్ సుమన్ కసానా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఎస్ హెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ కె.మధు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఛైర్మన్ భాస్కరరావును కలిసిన

# చర్చి కమిటీ సభ్యులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్:**

బాప్టిస్ట్ ప్రాపర్టీస్ ప్రొటెక్షన్ సెంట్రల్ కమిటీ ఛైర్మన్ గంగవరపు భాస్కరరావుని ఒంగోలు పట్టణంలోని ఆయన నివాసంలో సత్తెనపల్లి బాగ్స్ మెమో రియల్ సెంటినరి బాప్టిస్ట్ చర్చ్ కార్యవర్గ ప్రతినిధులు కలవడం జరిగింది. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుజ్జర్లపూడి స్కైలాబ్, కార్యదర్శి కె.ఎం.ఆనిరాజ్, సభ్యులు గంగవరపు పెద్ద ప్రసాద్, రాచపూడి జయపాల్, దంతం కుమార్, పెద్దలు గంగవరపు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన కన్నా



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**

శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ శుక్ర వారం రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ని విజయ వాడ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిశారు. సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి గురించి, ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు కీలక అంశా లపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

## ఈపూరు గ్రంథాలయ శాఖలో పాఠశాల

# విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం






**ఈపూరు మేజర్ న్యూస్:**

వినుకొండ నియోజకవర్గం ఈపూరు మండలం గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన శిబిరం 28/05/2025 నుండి 06/06/2025 వరకు వివిధ అంశాలపై కథలు చెప్పడం, కథలు రాయడం, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్స్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ శిక్షణ ఇవ్వడం జరిగినది, ఆ అంశాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగింది, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 06తేదీన హైస్కూల్ ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం వరప్రసాద్, గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు మెమెంటో, ప్రశంసా పత్రం అందజేయడం జరిగినది. కార్యక్రమంలో ఈపూరు గ్రామస్తులు, గ్రంథ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతతోనే విద్యార్థుల్లో దాగి ఉన్న

# ప్రతిభ బయటకు వస్తుంది




**పెదకాకాని మేజర్ న్యూస్ :**

శాఖా గ్రంథాలయం పెదకాకాని నందు 28-04-2025 తేదీ నుండి 06-06-2025వ తేదీ వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది గ్రంథాలయాధికారి వేముల విజయ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం మరియు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెదకాకాని గ్రామపంచాయతీ సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి విచ్చేశారు 40 రోజులు జరిగిన కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు నేర్చుకున్న వివిధ అంశాలు స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్, పేపర్ క్రాఫ్ట్,మ్యాజిక్ క్లాస్, మ్యాథమెటిక్స్, సైన్స్ మొదలగు సోషల్,తెలుగు పద్యాలు మొదలుకొని నేర్చుకున్న వివిధ అంశాల గురించి సర్పంచ్ గారు అడిగి తెలుసుకున్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్,పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్, పద్యాల, దేశభక్తి గేయాలు పోటీలు స్టోరీ టెల్లింగ్,ఎక్కాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్‌చే బహుమతులు ఇవ్వటం జరిగినది. సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యార్థులు ఉన్నత శిఖరాలుకు చేరుకోవడానికి ఈ సమ్మర్ క్యాంపు ఎంతగానో దోహదపడుతుందని తెలియజేసినారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి వార్తాపత్రికలు మరియు మహనీయుల జీవిత చరిత్ర పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విద్యార్థులు మొబైల్ అనే భూతాన్ని వదిలి గ్రంథాలయ బాట పట్టి వారు గ్రంథాలయంలోని పుస్తకాలు చదివిజ్ఞానవంతులుగా, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. శుభాకాంక్షలు తెలియజేసి ఈ కార్యక్రమం ముగించడం జరిగినది. తదుపరి విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ హనీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెల్ప్ ఫౌండేషన్ మొక్కలు నాటే కార్యక్రమం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్:**
పట్టణం 31 వ వార్డు నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లి బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రోత్సహించే లక్ష్యంతో పట్టణంలో కొన్ని ప్రదేశాలలో మొక్కలు నాటడం జరుగుతుందని, పర్యావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటాలని, కాలుష్యం నివారించడం కోసం అందరము కృషి చేయాలని, పాఠశాలలు కాలేజీలు తెరిచిన వెంటనే పర్యావరణం పై విద్యార్థి స్థాయి నుంచి అవగాహన కల్పించి మొక్కలు నాటించే కార్యక్రమాన్ని చేపట్టటం హెల్ప్ ఫౌండేషన్ ద్వారా జరుగుతుందన్నారు. మీ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటిన చాలునని, మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ మస్తాన్ ఐటిఐ కాలేజీ ప్రిన్సిపల్ రమేష్ బాబు, ఫౌండేషన్ సభ్యులు అక్షయ్, శ్రీనాథ పాల్గొన్నారు.

## తెలంగాణ సీ.ఎం.రేవంత్ రెడ్డిని కలిసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**
పల్నాడు జిల్లా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం రోజు నందమూరి వసుంధర బాలకృష్ణ సమీప బంధువు కృష్ణపట్నం పోర్ట్ మాజీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అయిన ఎండలూరి అనిల్ కుమార్ కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్లగా అదే కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సంఘటనతో అక్కడ ఉన్న హైదరాబాద్ వాసులు కొంతమంది నాయకులు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తోడుకొని వెళ్లారు. దీంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యరపతినేని కుశల ప్రశ్నలు అడిగారు. ఇరువురు ఆప్యాయంగా కొద్ది నిమిషాలు ముచ్చటించారు. గతంలో ఇరువురు కలిసి పనిచేసిన తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాదులో నివాసం ఉంటున్న కృష్ణ, గుంటూరు జిల్లాలకు చెందిన పలువురు వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు హాజరు కావడం జరిగింది.

## దారా పృథ్వి ఆకస్మిక మృతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
పిడుగురాళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు దారా చెన్నయ్య కుమా రుడు పృథ్వీరాజ్(28) శుక్రవారం ఆకస్మిక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పృథ్వీరాజ్ మృతి పట్ల నగరంలోని న్యాయవాదులు, ప్రముఖులు పృథ్వీరాజ్ పార్థివ దేహాని సందర్శించి నివాళులు అర్పించారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, చింతలపూడి అశోక్ కుమార్, సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## ప్రభుత్వ పాఠశాలలకు అందించే వివిధ రకాల కిట్లను పరిశీలించిన మంత్రి లోకేష్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
వచ్చే విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలకు అందించే వివిధ రకాల కిట్లను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ప్రభుత్వం అందించబోయే కిట్లను అధికారులు ప్రదర్శించారు. ఆయా కిట్లను పరిశీలించిన మంత్రి లోకేష్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 222 పీఎం శ్రీ పాఠశాలలకు స్టెమ్ ల్యాబ్ కిట్లను అందించనున్నారు. ఒక్కో స్టెమ్ ల్యాబ్ కిట్ లో 335 ఐటెమ్స్ ఉండనున్నాయి. రీసెర్చ్, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ గా వీటిని రూపొందించడం జరిగింది. విద్యార్థులకు సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం అంశాలలో ప్రాక్టికల్ నాలెడ్జ్, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇది దోహదపడనున్నాయి. వీటితో పాటు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, సెకెండరీ స్కూల్స్‌కు అందించే లైబ్రరీ బుక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన జాదు పిటారా కిట్, ఎఫ్ఎల్ఎన్ ప్రింట్ రిచ్ మెటీరియల్స్, గ్రేడ్ 1,2 విద్యార్థుల కోసం రూపొందించిన ఎఫ్ఎల్ఎన్ హ్యాండ్ మేడ్ మెటీరియల్స్‌ను




పరిశీలించారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రామవరప్పాడు ప్రభుత్వ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న ఎమ్.మస్తాన్ రావు, విజయవాడ పటమట ఎంపీయూపీ స్కూల్ లో రెండో తరగతి చదువుతున్న ఓ.నిహారిక గీసిన డ్రాయింగ్స్ ను సిబ్బంది మంత్రి లోకేష్ కు బహూకరించారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన కీర్తిచక్ర అవార్డు గ్రహీత

# మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు

### - రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని అభినందించిన మంత్రి లోకేష్

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**
దేశంలోనే ప్రతిష్టాత్మక కీర్తిచక్ర అవార్డు పొందిన ఆర్మీ మేజర్ మల్లా రాంగోపాల్ నాయుడు కుటుంబ సభ్యులతో సహ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన మల్లా రాంగోపాల్ నాయుడు మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ, 56వ బెటాలియన్, రాష్ట్రీయ రైఫిల్స్ మేజర్‌గా పనిచేస్తు డగా.. జమ్ముకశ్మీర్ లోని నియంత్రణ రేఖ వద్ద దేశం కోసం ప్రాణాలకు తెగించి నలుగురు ఉగ్రవాదులను మట్టుబెట్ట డంతో పాటు తోటి సైనికులను రక్షిం చారు. దీంతో మేజర్‌రాం గోపాల్ నాయుడును ఈ ఏడాది మే 22వ తేదీన రాష్ట్రపతి



ద్రౌపది ముర్ము శౌర్య పురస్కారమైన కీర్తి చక్రతో సత్కరించారు. ఈ అవార్డుకు ఎంపికైన మొట్టమొదటి తెలుగు వ్యక్తిగా రాంగోపాల్ నాయుడు నిలిచారు. దేశం కోసం అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి కీర్తి చక్ర అవార్డు పొందిన రాంగోపాల్ నాయుడును ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అభినందించారు. దేశంతో పాటు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణంగా ఉందని ప్రశంసించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పదో తరగతి పరీక్షలలో అవకతవకలపై

# ప్రభుత్వము సరైన నిర్ణయం తీసుకోవాలి

### - డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**
పదో తరగతి పరీక్ష ఫలితాలలో వచ్చిన అవకతవకలపై విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోవాలని కూటమి ప్రభుత్వానికి వైయస్ఆర్ రాష్ట్ర వైద్యుల విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో రీ వెరిఫికేషన్ కోసం 64 వేల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారంటే పదో తరగతి పరీక్షల్లో ఎలాంటి తప్పులు జరిగాయా గుర్తిం చాలన్నారు. అన్ని పరీక్ష ఫలితాలలో తొంభై శాతం పైగా వచ్చి ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయినట్లు కొంతమంది విద్యార్థులకు వచ్చింది, రీ వెరిఫికేషన్‌లో ఆ విద్యార్థి తొంభై శాతం వచ్చినట్టు రిజల్ట్ వచ్చింది, ఆ విద్యార్థి హెయిర్ స్టడీస్ అవే ఎందుకు అప్లై చేసుకునే డేట్లు అన్ని ఐ పోవటం వల్ల ఎంతో నష్టపోవాల్సి వచ్చిందని ఆయన తెలియజేశారు. పిడుగురాళ్ల పట్టణంలో ఓ విద్యార్థిని తను పరీక్ష ఫలితాల్లో ఒక ప్రశ్నను గ్యాప్ వదులుకొని మరో కొన్ని ప్రశ్నలు రాయగా ఖాళీగా ఉన్న పేపర్ పట్టికి ప్రశ్నలు వెరిఫికేషన్ చేసి మిగతా రెండు ప్రశ్నలు వేయటం వల్ల ఆ విద్యార్థిని ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. ఇలా జరిగిన పదో తరగతి పరీక్ష ఫలితాలపై వెంటనే ఓటమి ప్రభుత్వం స్పందించి విద్యార్థుల భవిష్య త్తుపై మంచి ఆలోచన చేయా లని ఆయన సూచించారు..



# పేదలకు అందుబాటులో అత్యాధునిక దంత వైద్యం అదే సిబార్ నైజం

**పెదకాకాని మేజర్ న్యూస్ :**

వైద్యం ఖరీదు అయిపోయిన ఈ రోజుల్లో కూడా అత్యాధునిక దంత వైద్యాన్ని సైతం సిబార్ దంత వైద్య కళాశాల పేదలకు అందుబాటులో ఉంచుతూ తన ఉదారతను చాటుకుంటుంది దంత వైద్యంలో మూలాలకు వెళ్లి పరిశోధన చేసి ఉత్తమమైన ఫలితాలు సాధించి వాటిని పేదలకు చేరువ చేయాలని సంకల్పంతో స్థాపించిన సిబార్ దంత వైద్య కళాశాల ఆ దిశగా అడుగులు వేస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ డీన్ లింగమనేని కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెలపాడు గ్రామంలో ఏర్పాటైన ఈ కళాశాల ఈ దంత వైద్య కళాశాల లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిపార్ట్మెంట్ ఆఫ్ ఓరల్ అండ్ మ్యాగ్జిల్లో ఫేషియల్ సర్జరీ విభాగం అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుంది.

ఈ విభాగం నందు పుచ్చిన పళ్ళు కదిలిన పళ్ళు విరిగిన పళ్ళు సరిగా రాని పళ్ళు దవడ నుండి తీసివేయడం ప్రమాదాల వలన కానీ గొడవల వలన కానీ విరిగిన దవడలకు శస్త్ర చికిత్స చేయడం ఎత్తుగా ఉన్న దవడలను సరి చేయడం లోపలికి ఉన్న దవడలు సరి చేయుటకు సర్జరీ చేయడం గ్రహణం మొర్రి వలన వచ్చు చీలిక కలిగిన పెదవులు చీలిక గల అంగిలిని అంగిలిని సరిచేయుట సిగరెట్లు త్రాగటం గుట్కా పాన్ మసాలా వలన మద్యం సేవించడం పొగాకు నవలడం వలన నోటిలో దవడలకు వచ్చు ట్యూమర్ మరియు సిస్టలతొలగించడం వంటి





సర్జరీలు సమర్థవంతంగా అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యంతో అందించటం జరుగుతుంది. ఓరల్ అండ్ మ్యాగ్జిల్లో ఫేషియల్ సర్జరీ విభాగం హెచ్ ఓ డి శ్రీనివాస్ చక్రవర్తి మాట్లాడుతూ కళాశాలలో సర్జరీలు నిర్వహించుటకు అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉందని ప్రతి సంవత్సరం రెండు వేలకు పైగా సర్జరీలు నిర్వహిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా కాస్మోటిక్ సర్జరీ శాశ్వత పళ్ళ నిర్మాణం ఇంప్లాంట్ పద్ధతి ద్వారా బ్లాక్ ఫంగస్ ద్వారా దవడలు తొలగించిన వారికి పేషంట్ స్పెసిఫిక్ ఇంప్లాంట్స్ దవడలు అమర్చడం.

కాస్మోటిక్ ముక్కు సర్జరీలు చేయడం జరుగుతుందని అన్నారు గుంటూరు కృష్ణ ప్రకాశం జిల్లాల నుండి ఎంతో మంది సర్జరీల కోసం శివారు దంత వైద్య కళాశాలను సంప్రదించడం జరుగుతుందని వారికి అత్యాధునిక వైద్యాన్ని అతి తక్కువ ఖర్చులో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడితే...

## లక్షన్నర వరకు ఉచిత వైద్యం..



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు లక్షయాభై వేల వరకు ఉచిత వైద్యం అందించడానికి వీలు కల్పిస్తూ కేంద్ర రహదారుల రవాణా శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఆదేశాలు మే ఐదు నుంచి అమల్లోకి వచ్చినట్లు కేంద్రం ప్రకటించింది. గత జనవరిలో రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్ లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ప్రస్తుతం కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పథకానికి క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ఆఫ్ రోడ్డు యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం 2025గా కేంద్ర ప్రభుత్వం పేరు పెట్టింది. పథకంలోనే అంశం మోటార్ వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైనా ఈ పథకం పేరుతో హాస్పిటల్ లో రూ. లక్ష యాభై వరకు నగదు రహిత వైద్య సేవలు పొందటానికి అర్హులు అవుతారు. ఈ సేవలు ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజులు వరకు పొందవచ్చు. ఈ నోటిఫికేషన్ లో బాధితుల కోసం ట్రామా, పాలీట్రామా సేవలు అందించగల సామర్థ్యం ఉన్న అన్ని హాస్పిటల్లోనూ ఈ పథకం లోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఈ నోటిఫికేషన్ ప్రకారం రోడ్డు ప్రమాదా బాధితున్ని హాస్పిటల్ కు తీసుకువచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ హాస్పిటల్ లో సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో హాస్పిటల్ కు పంపించాల్సి ఉంటుంది. అందుకోసం సదరు హాస్పటల్ వారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. హాస్పటల్ నుంచి బాధితుడు డిశ్చార్జ్ అయిన తరువాత వైద్య సేవలు అందించిన హాస్పటల్ అందుకు సంబంధించిన బిల్లులను ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్ లో అప్లోడ్ చేసి క్లైమ్ చేసుకోవలసి ఉంటుంది.

## పల్నాడు జిల్లా ప్రజలందరూ బక్రీద్ పండగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### - జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :**



పల్నాడు జిల్లాలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులకు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపిఎస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ ఉల్ అదా (బక్రీద్) త్యాగానికి, భక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో శాంతి, సంతోషం, సౌభాగ్యాన్ని తీసుకు రావాలని, ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా సంరక్షణ చట్టం 2017 అమలులో ఉంది. గోవులను వదించడం పూర్తిగా నిషిద్ధం. ఈ చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా, సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ గారు హెచ్చరించారు.కుల మతాలకు అతీతంగా పండగలు జరుపుకుంటూ పల్నాడు జిల్లా ప్రజలు సోదర భావంతో మెలిగి స్ఫూర్తిగా నిలవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను, పుకార్లను ఎవరు నమ్మకూడదని షేర్ చేసే ముందు అందరూ ఆలోచించాలన్నారు.ఏ చిన్న సమస్య అయినా పోలీసులదృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలపై, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సోషల్ మీడియాలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీసులు 24x7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. పండుగల సందర్భంగా వదంతులు, పుకార్లను నమ్మ కూడదని తెలియజేయాల్సిన బాధ్యత మత పెద్దలదేనన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులలో వీడియోలను గాని, వార్తలు గాని, షేర్ చేసే ముందు నిజమా కాదా తెలుసుకోవా లన్నారు గ్రూపులలో తప్పుడు సమాచా మనోభావాలను గౌర వించుకుంటూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపు కుంటూ ప్రతి ఒక్కరూ పోలీస్ యంత్రాంగానికి సహ కరించాలన్నారు. పోలీసు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ పండుగ ప్రార్థనలు జరిగే మసీదులు, ఈద్గాలు, ఇతర కీలక ప్రాంతాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలి.పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేయాలి.పోలీసు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిం చాలి. ఏదైనా సహాయం కావాలంటే వెంటనే స్పందించాలి. స్థానిక మత పెద్దలు, కమ్యూనిటీ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, సమాచారాన్ని మార్పిడి చేసుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు, రెచ్చగొట్టే సందేశాలపై నిఘా ఉంచి, తక్షణమే చర్యలు తీసుకోవాలి. పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కంచి శ్రీని వాసరావు ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## జూన్ 8న సీనియర్ సిటిజెన్లతో యోగాంధ్ర

### : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్ :-**



జిల్లా కేంద్రం నరసరావు పేటతో పాటు, సత్తెనపల్లి, పిడుగు రాళ్ల పట్టణాలలో జూన్ 08న సీనియర్ సిటిజెన్లతో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తెలిపారు. వృద్ధుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం యోగాంధ్ర కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ 9 సోమవారం గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో యోగాంధ్ర ర్యాలీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా వ్యాప్తంగా 5,000 ప్రాంతాల్లో ఏకకాలంలో యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు స్థలాలను ఎంపిక చేసి, ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.యోగాంధ్ర యాప్ ద్వారా గుర్తించిన యోగా ఔత్సాహికులకు సంబంధిత యోగా శిక్షకులను మ్యాపింగ్ చేసే ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో యోగా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని డీఎంహెచ్వో ను ఆదేశించారు.

# రైతాంగానికి మేలు జరిగేలా పాలకవర్గం పనిచేయాలి ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**


నరసరావుపేట వ్యవసాయ రంగాన్ని పరిపుష్టి చేసేందుకు రైతులకు మేలు చేసేందుకు ఏఎంసి పాలకవర్గం చిత్త శుద్ధితో పని చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ శాఖ యార్డు ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గ బాధ్యతల స్వీకార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు డా"చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని సముచిత రీతిలో గౌరవిస్తుందన్నారు ఏఎంసి చైర్మన్ శ్రీనివాసరావును వైస్ చైర్మన్ ఆంజనేయులు ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ అభివృద్ధికి నిధుల సమీకరణకు ఆయన సహకరిస్తానన్నారు చైర్మన్ వైస్ ఛైర్మన్లతో పాటు మరో 13 మంది డైరెక్టర్లుగా పాలక వర్గం బాధ్యతలు స్వీకరించింది అధ్యక్షత వహించిన కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ నియోజకవర్గ మార్జెట్ యార్డ్ కమిటీ కి విశేషమైన చరిత్ర ఉందన్నారు అత్యధిక మంది తెదేపా నాయకులే చైర్మన్ లుగా పనిచేసారన్నారు వారందరూ పార్టీకి కష్టపడి పనిచేసిన వారేనన్నారు ప్రస్తుత చైర్మన్ శ్రీనివాసరావు విద్యార్థి దశ నుండే పోరాటపటిమ కలిగిన వారన్నారు ఈ స్థాయికి చేరుకోవాడానికి ఆయన కృషి ఎంతో ఉందన్నారు అంచెలంచెలుగా ఎదిగారని ప్రత్యేకంగా అభినందించారు ఎ ఎం సి చైర్మన్ శ్రీనివాసరావు వైస్ చైర్మన్ ఆంజనేయులు మాట్లాడుతూ మమ్మల్ని నమ్మి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు కు వారు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు చేతుల మీదుగా 61 మంది రైతులకు రాయితీగా పోను?12,05,516 రూపాయల విలువైన తైవాన్ స్ప్రేయర్లు వ్యవసాయ శాఖ పనిముట్లను పంపిణీ చేశారు కార్యక్రమములో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు మాజీ చైర్మన్‌లు ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ప్రజావేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ

**- సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

బినరసరావుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజావేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు నియోజకవర్గంలోని ప్రజల వద్ద నుండి వినతి పత్రాలను అందుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం నియోజకవర్గం టీడీపీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు తెలుసుకొనుటకు ప్రజా వేదిక నిర్వహిస్తు న్నామని ప్రజావద్ద నుండి పెద్ద ఎత్తున వినతి పత్రాలు వస్తున్నాయని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా సమస్య లను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ జనసేన కూటమి నేతలు పాల్గొన్నారు.



# ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డిఎస్సీ చేపట్టాం

**- పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించాం**

**- విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష**



**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో తొలిసారిగా అత్యధికంగా 16,347 టీచర్ పోస్టులతో మెగా డిఎస్సీ చేపట్టామని, ఇది సువర్ణాక్ష రాలతో లిఖించదగిన అధ్యాయమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ అన్నారు. ఉండవల్లి నివా సంలో పాఠశాల, ఇంటర్మీడియట్, ఉన్నత విద్య, వయోజన విద్య, సమగ్రశిక్ష ఉన్నతా ధికారులతో సుదీర్ఘంగా వివిధ అంశాలపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఎటువంటి సమస్యలు తలెత్తకుండా డిఎస్సీ పరీక్ష ప్రక్రియను ప్రారంభించిన అధికారులను ఈ సందర్భంగా అభినందించారు. డిఎస్సీ పరీక్షకు తొలిరోజు ఉదయం 88శాతం, సాయంత్రం సెషన్ లో 86శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు తెలిపారు. అకడమిక్ క్యాలెండర్, లీప్ యాప్ కూడా సిద్ధం చేశామని చెప్పారు. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహణ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి విద్యాప్రమాణాలను మెరుగు పరుస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. అంతిమంగా రాబోయే నాలుగేళ్లలో ఎపి మోడల్ ఎడ్యుకేషన్ తేవడమే తమ లక్ష్యమని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను కూడా విజయవంతంగా ప్రారంభించామని తెలిపారు. 27వేల మందికిపైగా స్కూల్ అసిస్టెంట్ల బదిలీలను ఆన్ లైన్ విధానంలో పారదర్శకంగా చేపట్టాం. ఇదివరకెన్నడూ లేనివిధంగా 4వేలమందికి పైగా టీచర్లకు స్కూల్ అస్సిటెంట్లు గా ప్రమోషన్లు కూడా ఇస్తున్నామని తెలిపారు. ఎటువంటి రాజకీయజోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ మేరకు పూర్తి పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్లు ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు.

రాష్ట్రంలో నూరుశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా అక్షర ఆంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు మంత్రి లోకేష్ చెప్పారు. రాష్ట్రంలో 15 - 59 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇప్పటికీ 81లక్షలమంది నిరక్షరాస్యులుగా ఉండ టంపై మంత్రి విస్మయం వ్యక్తంచేశారు. భారదేశంలోనే వయోజన విద్యలో ఆంధ్రప్రదేశ్ అట్టడుగున ఉన్న నేపథ్యంలో ఇకపై మిషన్ మోడ్ లో వయోజన విద్యా కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఉల్లాస్ ప్రోగ్రామ్ లో భాగంగా ఈ ఏడాది మార్చిలో 3.95లక్షల మందికి అక్షరాస్యత పరీక్షలు నిర్వ హించగా, 3.53లక్షలమంది (90.12%) మంది పాసయ్యారని తెలిపారు. వయోజన విద్యా విభాగంలో 247 పోస్టులకుగాను 109 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా మంత్రి దృష్టికి తేగా, నూరుశాతం లక్ష్యాన్ని సాధించగలిగే అంకితభావం కలిగిన వారిని మాత్రమే పాఠశాల విద్యాశాఖ నుంచి తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో అక్షరాస్యతలో టాప్-3 రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్ ఉండాలని, ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సప్లయ్ %-% డిమాండ్ కు అనుగుణంగా స్కిల్లింగ్ ఎకోసిస్టమ్ ను ఏర్పాటుచేయాలని, నైపుణ్యం యాప్ ను అప్ గ్రేడ్ చేయాలని స్కిల్ డెవలప్ మెంట్ అధికారులకు మంత్రి లోకేష్ సూచించారు. నైపుణ్యం పోర్టల్ లో అభ్యర్థుల నమోదు, శిక్షణ, సామర్థ్య పరీక్ష, సర్టిఫికేషన్, ఉద్యోగ కల్పన, పరిశ్రమల అనుసంధానం, పరిశ్రమల్లో ఖాళీల వివరాలు మొదలైన వాటిని పొందుపర్చాలని అన్నారు.

సెక్టార్ వైజ్ ప్లేస్ మెంట్స్, జాబ్ మేళాల వివరాలను కూడా ఇందులో పొందుపర్చాలన్నారు. నైపుణ్యం యాప్ ద్వారా ఈ ఏడాది 6,83,052మంది దరఖాస్తు చేసుకోగా, 6,45,163మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని, వారిలో 77,703మందికి ఉద్యోగాలు లభించాయని ఎపిఎస్ఎస్డిసి సిఇఓ గణేష్ కుమార్ తెలిపారు.

రాష్ట్రానికి మంజూరైన 125 ఆటిజం సెంటర్లను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆటిజం తో బాధపడుతున్న వారి తల్లిదండ్రులకు ఊరట కలిగించేలా ఈ సెంటర్లలో నిపుణులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు. ఆటిజం పై ఏర్పాటు చేసిన ప్రజా ప్రతినిధుల కమిటీ సలహాలు తీసుకోవాలని సూచించారు. స్కూల్ కిట్స్ అన్ని త్వరితగతిన విద్యార్థులకు అందేలా చూడాలని సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాస్ ను ఆదేశించారు.

ఉన్నత విద్యపై మంత్రి నారా లోకేష్ సమీక్షిస్తూ... యూనివర్సిటీల నుంచి విద్యార్థులు బయటకు వచ్చేటప్పటికే సరైన నైపుణ్య శిక్షణ పొంది ఉద్యోగం సాధించే దశకు చేరుకోవాలని అన్నారు. ఇందుకు అవసరమైన నైపుణ్యశిక్షణ కార్యక్రమాలను కాలేజ్ స్థాయిలోనే పెద్దఎత్తున చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వివిధ యూనివర్సిటీల విసి పదవులకు సెర్చి కమిటీల ద్వారా సాధ్యమైనంత త్వరగా పేర్లు సూచించాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తిని కోరారు. చైర్మన్ స్పందిస్తూ... ఈనెలాఖరులోగా ఆయా వర్సిటీలకు సెర్చికమిటీ సిఫారసులను పంపిస్తామని తెలియజేసారు. వివిధ యూనివర్సిటీల చట్టాలను సమీక్షించి అతి త్వరలో ఏకీకృత చట్టాన్ని తీసుకురావాలని మంత్రి సూచించారు. ఇందులో గవర్నింగ్ బోర్డ్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ, అకడమిక్ కౌన్సిల్ మొదలగు విభాగాలు ఉంటాయని మధుమూర్తి మంత్రికి వివరించారు. ఎప్ సెట్, లా సెట్, పిజి సెట్ వంటి ప్రవేక్ష పరీక్షలను నిర్ణీత క్యాలెండర్ ప్రకారం నిర్వహిస్తున్నామని, అకడమిక్ క్యాలెండర్ ప్రకారం కాలేజీలు ప్రారంభం అవుతాయని తెలియజేసారు. విద్యార్థుల నమోదు కై అపార్ ఐడి 98శాతం పూర్తిచేశామని, త్వరలో నూరుశాతం పూర్తిచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఐఎస్ బి, ట్రిపుల్ ఐటి, ఇంగ్లీషు అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ), సౌత్ ఏషియన్ యూనివర్సిటీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ అండ్ రీసెర్చి (నైపర్) ఏర్పాటుపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో ఫారిన్ యూనివర్సిటీలు, ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతులపై మంత్రి సమీక్షించారు.

ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు కు అడ్డంకిగా ఉన్న జాయింట్ సిర్టిఫికేషన్ ఆఫ్ డిగ్రీస్ (జేసిడి) నిబంధనలను సడలించే అంశం పై చర్చించారు. నాణ్యత పై ఎటువంటి రాజీ లేకుండా ప్రైవేట్ కాలేజీలకు ఇచ్చే ఎన్ఓసి లు మరింత సులభతరంగా అందజేయాలని ఆదేశించారు. అలాగే త్రిపుల్ ఐటి కనిగిరి ఏర్పాటు పై సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, కళాశాల విద్య డైరక్టర్ నారాయణ్ భరత్ గుప్తా, ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తి, ఎపి స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ సిఇఓ గణేష్ కుమార్, సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతినేని శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుక

-హాజరైన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులు దిలీప్, ఇగ్నితలను ఆశీర్వదించారు. వివాహ బంధంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ తో పాటు ఎమ్మెల్యే లు నక్కా ఆనందబాబు, దూళ్లిపాళ్ల నరేంద్ర, నసీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలి కార్పోరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ బోర్డ్ తమ్మిశెట్టి జానకీ దేవి, టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఆకుల జయసత్య లతో పాటు పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే నసీర్ బక్రీద్ శుభాకాంక్షలు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** దయ, త్యాగం, సమానత్వానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులంతా సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ఆకాంక్షించారు . శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ముస్లింలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఎదుటి మనిషిలో మంచితనాన్ని చూడటమే బక్రీద్ సారాంశమని పేర్కొన్నారు. పేదలకు సాయపడడంలోనే అసలైన సంతోషం ఉందని, ఇదే బక్రీద్ పండుగ చెప్పే సిద్ధాంతమని వివరించారు.

**ఈద్గాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

బక్రీద్ పండుగ సందర్భంగా గుంటూరు నగరంలోని ఈద్గాలను ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. పండుగ రోజు ప్రత్యేక ప్రార్థనలకు హాజరయ్యే ముస్లిం సోదరులకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. మంచినీటి సదుపాయం, టెంట్ల ఏర్పాటు వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777


# ప్రజలకు, ప్రభుత్వానికి వారధి ప్రజా దర్బార్

- ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతాం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా నిర్వహణ
- ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా దర్బార్ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే వారి కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను సావధానంగా ఆలకించారు. ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, మురుగునీరు, వ్యక్తిగత సమస్యల కోసం ఎక్కువ అర్జీలు ప్రజలు సమర్పించారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపిస్తామని, వెంటనే అధికారులకు ఆదేశాలు ఇస్తామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. గతంలో రేషన్ కార్డుల కిఒసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ అర్హతను బట్టి మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు.. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కేవలం ప్రజాదర్బార్ రోజునే కాకుండా సమస్యలు ఉంటే



తనను ఎప్పుడైనా కలవచ్చని సూచించారు. వృద్ధులు పింఛన్ల కోసం అర్జీలు అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో కేవలం 10 నెలల కాలంలోనే సీసీ డ్రెయిన్లు, రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వివిధ కారణాలను అడ్డుపెట్టి పింఛన్లకు ఎసరు పెట్టారని, రేషన్ కార్డులు తీసేశారని వివరించారు. అర్హతను బట్టి వీరందరికీ తిరిగి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే నసీర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గొల్ల ప్రభాకర్, హఫీజ్, సలీం, ఆంజనేయ ప్రసాద్, కందుకూరి వెంకట్, వంగర ఏడుకొండలు, అల్లం బాజీ, బ్రహ్మ సన్ని శ్రీనివాసరావు, ప్రభాకర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ అధ్వానంగా ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేసిన టిడిపి నేతలు






**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అనేక డివిజన్లలో శానిటేషన్ నిర్వహణ చాలా అధ్వానంగా ఉందని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఎమ్మెల్యే గల్లా మాధవికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల అర్జీలు స్వీకరించి,వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే గల్లా మాధవి ఆదేశాలు జారీ చేశారు.తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే గల్లా మాధవి కేక్ కట్ చేసి ఆయనకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. టిటి అకాడమీకి చెందిన విద్యార్థులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి "బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు" అందించారు.అదే విధముగా శ్రీలక్ష్మి నగర్, ఉద్యోగ నగర్ లో సీసీ డ్రైన్లు, రోడ్లు నిర్మించాలని, గుడి నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఉద్యోగ నగర్ కాలనీ వెల్ఫర్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఉన్న రజక వృత్తిదారుల కోసం శుభకార్యాలు చేసుకోవటానికి "కమ్యూనిటీ హాల్" నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఆర్. యం. పి మరియు పిఎంపీ వైద్యులను హెల్త్ ప్రొవైడర్లుగా గుర్తిస్తూ జీవో నెంబర్ 46ను పునరుద్ధరించవలసిందిగా కోరారు. వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

# సంద్రేస్ మార్కెట్లో చెత్త లేకుండా చూడండి : కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సంద్రీస్ మార్కెట్ చెత్త ఆస్కారం లేకుండా, ఆస్కారం కల్గిన పండ్ల దిగుమతి చేయు వారి నుండి ఆసీలు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు కల్గిన టెండర్ దారు నిర్దేశిత గెజిట్ లోని నిబంధనలు పాటించనందున తన రుసుం వసూళ్లు చేసుకునే హక్కును ఈ నెల 4వ తేదీ నుండి రద్దు పరచడం జరిగిందని, పండ్ల దిగుమతి వ్యాపారులు ఆసీలు రుసుంను జిఎంసి రెవెన్యూ సిబ్బందికే చెల్లించాలని, అలాగే నగరంలో తోపుడు బండ్ల వారు ఎవ్వరికీ ఆసీలు ఇవ్వాల్సిన అవసరం లేదని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంద్రీస్ మార్కెట్ చెత్త ఆస్కారం లేకుండా, ఆస్కారం కల్గిన పండ్ల దిగుమతి చేయు వారి నుండి ఆసీలు రుసుం వసూళ్లు చేసుకునే హక్కు పొందిన కాంట్రాక్టర్ షేక్



షంషీర్ నిర్దేశిత పరిధిదాటి తోపుడు బండ్లు, తాటి ముంజలు, బొప్పాయిలు, జామ కాయలు, ఈత కాయలు అమ్మే వారి నుండి కూడా ఆసీలు వసూళ్లు చేస్తున్నారన్నారు. అలాగే కేటాయించబడిన హిమని స్వీట్ షాప్ నుండి సంద్రీస్ పండ్ల మార్కెట్ వరకు వచ్చే చెత్తను సదరు కాంట్రాక్టరే తన స్వంత ఖర్చులతో పొత్తూరులోని డంపింగ్ యార్డ్ కి తరలించాల్సి నిబంధన ఉన్నా తరలించడం లేదని అందిన ఫిర్యాదులను విచారించగా తరలించడం లేదని నిర్ధారణ జరిగిందన్నారు. సదరు కాంట్రాక్టర్ గుంటూరు నగరపాలక సంస్థ 2025-26 సంవత్సరం గెజిట్ నిబంధనల మేరకు నిర్దేశిత అమౌంట్ కి సంబందించి ముందస్తు చెల్లుబాటు అయ్యే చెక్ లను, లీజు అగ్రిమెంట్ రిజిస్టర్ చేయించి జిఎంసికి అందించనందున వారికి కేటాయించిన రుసుం వసూళ్లు చేసుకునే హక్కును ఈ నెల 4వ తేదీ నుండి రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. నగరంలో తోపుడు బండ్ల వారు ఎవ్వరికీ ఆసీలు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరైనా వసూళ్లు చేస్తే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి ఫిర్యాదు చేస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.